ఎన్‌బీకేఆర్‌లో సాంకేతిక సదస్సు

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో శనివారం ఐఈఈఈ విభాగం ఆధ్వర్యంలో నెక్సుస్పైర్స్ 2కె24 జాతీయ సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఇందులో పలు ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. కోడ్ డీబగ్గింగ్, మినీ హ్యాకథాన్, టెక్ డిబేట్ తదితర అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి బహుమతులు అందజేశారు. హెచ్‌వోడీలు రాజశేఖర్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, కిషంధర్ పాల్గొన్నారు.

15 మంది వలంటీర్లు రాజీనామా

చిల్లకూరు : మండల కేంద్రమైన చిల్లకూరులోని 1, 2 సచివాలయాలకు చెందిన వలంటీర్లు 15 మంది శనివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో భానుమూర్తికి అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థం సేవలు అందిస్తున్న తమపై టీడీపీ, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేశారని వాపోయారు. దీంతో మనస్తాపం చెంది రాజీనామా చేసినట్టు తెలిపారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

దక్కిలి: పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఆ పార్టీ గిరిజన నాయకుడు టి.చెంచు మల్లికార్జునరావు తెలిపారు. ఆయన శనివారం పలుగోడు, ఆల్తూరుపాడు, మోపూరు రోడ్డు, సూరాయిపాళెం గిరిజన కాలనీల్లో ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు.

కూటమిని నమ్మి మోసపోవద్దు

గూడూరు రూరల్: కూటమి నేతల మాటలు నమ్మి మోసపోకుండా చెప్పింది చేసే నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు మేరిగ రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన శనివారం గూడూరులోని 24వ వార్డులో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో అలివికాని హామీలు ఇవ్వకుండా, చేయగలిగిందే జగనన్న చెప్పారని తెలిపారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యేగా తన తండ్రి మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాసిన నాగులు, మాజీ కౌన్సిలర్లు సుబ్రమణ్యం, కృష్ణప్రసాద్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జి నరసయ్య, వినోద్, బాలకృష్ణంరాజు, పూర్ణచంద్ర, పెంచల్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

సీఎం పర్యటనపై నాయకులతో సమీక్ష



నాయకులతో సమీక్షిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి

వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం వెంకటగిరి వస్తున్నారు. ఆయన సభను విజయవంతం చేద్దామని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి కోరారు. వారు శనివారం రాత్రి వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో ఉన్న ఎన్‌జేఆర్ భవనంలో నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, కొడవలూరు ధనుంజయరెడ్డి, డొంతుబాలకృష్ణ, నక్కా వెంకటేశ్వర్లు, ఎల్.కోటేశ్వరరావు తదితరులతో సమీక్షించారు. వారు మాట్లాడుతూ నేడు విడుదల చేసిన మేనిఫెస్టో ప్రతిపక్షాలకు మత్రిభ్రమించే విధంగా ఉందన్నారు. మేనిఫెస్టో విడుదల చేసిన మరుసటి రోజే ముఖ్యమంత్రి వెంకటగిరికి రానుండడం శుభపరిణామమన్నారు. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు వెంకటగిరిలోని త్రిభువని సెంటర్ వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇప్పటికే ఏర్పాట్లను పరిశీలించి తగు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. నియోజవర్గం నుంచే కాకుండా తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వైఎస్సార్‌సీపీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జరిగిన మేలును గుర్తించి ఆశీర్వదించండి



పాలిచెర్లలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న మేరిగ మురళీధర్

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్
- గ్రామాల్లో విస్తృత ప్రచారం

గూడూరు రూరల్ : అర్హత ఉన్న ప్రతికుటుంబానికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన శనివారం యద్దల నరేంద్రరెడ్డితో కలిసి పాలిచెర్లరాజుపాళెం, పాలిచెర్ల, కొండాగుంట, వెడిచెర్ల, కుందకూరు, గొల్లపల్లి, నెర్నూరు, పుట్టంరాజువారికండ్రిగ, కొమ్మనేటూరు, తిరువెంగళాయపల్లి, చెమిర్తి, కందలి, తుంగపాళెం, నాయుడుపాళెం గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడి పాలన, ఇప్పుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనను బేరీజు వేసుకోవాలన్నారు. ఎవరి హయాంలో మీకు మంచి జరిగిందో ఆలోచన చేసి ఎన్నికల్లో ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న చేసేవి, చేయగలిగిన హామీలు మాత్రమే ఇస్తాడని, చంద్రబాబులాగా మోసపూరిత మాటలు చెప్పడని వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యేగా తనను, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ బూదూరు గురవయ్య, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ మల్లు విజయ్‌కుమార్ రెడ్డి, పరిశీలకులు ఎంఆర్‌సి రెడ్డి, ధనుంజయరెడ్డి, కొండూరు సునీల్‌రెడ్డి, 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, ఊటుకూరు మహేంద్రరెడ్డి, బాబురెడ్డి, కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, చంద్రమోహన్, రాజేష్, గోపాల్, శంకర్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, మహేంద్ర, ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య, కోటయ్య, నవనాదులు, నవశేఖర్, రత్నయ్య, సర్పంచ్‌లు విజయభాస్కర్‌రెడ్డి, కె.రమణమ్మ, పెంచలయ్య, శీనయ్య, చిన్నయ్య, వెంకటమ్మ, బల్లి వెంకటేశ్వర్లు, మస్తానయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఇంటింటా ప్రచారం



పెన్నబద్దెవోలులో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

కలువాయి: స్థానిక జెడ్పీటీసీ అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం నాయకులు, కార్యకర్తలతో కలిసి పెన్నబద్దెవోలులో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్టు గుర్తు చేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కలువాయి మండల అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, పార్టీ మండల కన్వీనర్ ఎంపీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ దూడల ఆదెమ్మ, సర్పంచ్ దాసరి వెంకటలక్ష్మమ్మ, చింతంరెడ్డి చినవెంకటరెడ్డి, బెల్లం వెంకటసుబ్బారెడ్డి, చాట్ల మల్లికార్జున, దాసరి పోలయ్య, ఆల పెదపెంచలయ్య పాల్గొన్నారు.

బాలయ్య పర్యటనతో ప్రయాణికుల ఇక్కట్లు



రాపూరులో ఆగిన వాహనాలు

రాపూరు: టీడీపీ నేత బాలకృష్ణ శనివారం రాపూరులో ఎన్నికల ప్రచారం చేశారు. ఇందులో భాగంగా మద్దెలమడుగు నుంచి స్థానిక మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో వెనకనుంచి వచ్చిన వాహనాలు, ముందుకు వెళ్లే ఎక్కడ పడితే అక్కడ ఆగిపోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. పోలీసులు అతికష్టం మీద ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. స్థానిక నాయకులను బాలయ్య వాహనం పైకి ఎక్కనీయకపోవడంతో సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.

నేటి నుంచి స్తంభాల గిరీశ్వరస్వామి తిరుణాళ్ల

దక్కిలి: మండలంలోని వెలుగొండలు కింద ఆహ్లాదకరమైన వాతావరణంలో నెలకొన్న స్తంభాల గిరీశ్వరస్వామి ఆలయం నెలకొంది. ఇక్కడ ఆదివారం నుంచి తిరుణాళ్ల ప్రారంభవుతున్నాయి. ఉదయం 6 గంటలకు విఘ్నేశ్వర పూజ, స్వస్తిపుణ్యాహవచనం, 7 గంటలకు ధ్వజారోహణం, అంకురార్పణ, 9 గంటలకు స్వామి, అమ్మవార్లకు అభిషేక పూజ, హారతి, నైవేద్యం, సాయంత్రం 6 గంటలకు గిరిజన సంప్రదాయం ప్రకారం పొందుసేవ, సోమవారం ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు అభిషేకం, పూజ, ఉదయం హారతి, 6 గంటలకు గణపతి పూజ, 7 గంటలకు కలశ స్థాపన, 8 గంటలకు నవగ్రహ మండలారాధన, నవగ్రహ హోమం, పూర్ణాహుతి, 9 గంటలకు స్వామి వారి చిత్రపటం ఊరేగింపు, రాత్రి 7 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణం, రాత్రి 12 గంటలకు గ్రామోత్సవం, మంగళవారం ఉదయం 9 గంటలకు వసంతోత్సవం, రాత్రి పార్వతి పరమేశ్వరుల తెప్పోత్సవం, రాత్రి 9 గంటలకు హారతి, నైవేద్యం, మే నెల 1వ తేదీన ధ్వజావరోహణం ఉంటాయని ఈవో ఏవీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

నా బిడ్డను ఆదరించండి



స్థానికులతో నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి రూరల్: వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి అండగా నిలిచి ఎన్నికల్లో గెలిపించాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె శనివారం వెంకటగిరిలోని 5వ వార్డులో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం, గతంలో తమ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తన బిడ్డ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మెట్టకూరు మునికృష్ణారెడ్డి, ఆనం లింగమూర్తి, బెల్లంకొండ జ్ఞానయ్య, అచ్చా భాస్కర్, ఎం శ్రీనివాసులునాయుడు, కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. రహ్మత్‌నగర్‌లోని ప్రజలతో మాట్లాడారు. డక్కిలి మండల నాగులపాడు పంచాయతీకి చెందిన భాస్కర్ నాయుడిని కలిసి మాట్లాడారు. వెంకటగిరి 19వ వార్డులో గురజాల ముద్దుకృష్ణజెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

క్లుప్తంగా

నేటి నుంచి ప్రచారం

సూళ్లూరుపేట రూరల్ : మండలంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉదయం పట్టణంలోని షార్ కాలనీల్లో, మధ్యాహ్నం వెలగలపొన్నూరు, సుగ్గుపల్లి, మంగానెల్లూరులో ప్రచారం ఉంటుందని చెప్పారు. దీనికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య హాజరవుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా బుల్లి తెర కమెడియన్ రియాజ్ ప్రచారానికి రానున్నట్లు సమాచారం.

కట్టువాపల్లిలో వైద్య శిబిరం



కట్టువాపల్లి ఎస్సీ కాలనీలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దొరవారిసత్రం : మండలంలోని కట్టువాపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం వైద్య శిబిరం నిర్వహించి జ్వరబాధితులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. గత నెల నుంచి ఈ కాలనీలో జ్వరాలతో అల్లాడిపోతున్న విషయం తెలుసుకున్న డీవీ సత్రం పీహెచ్‌సీ వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. మంచి నీటి పథకానికి చెందిన వాటర్ ట్యాంకులో క్లోరినేషన్ చేయకపోవడం వల్ల, తాగునీరు కలుషితమై జ్వరాలు అదుపులోకి రావడంలేదని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రకళ, వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కల్లూరులో అంకమ్మ దేవత కొలుపు



దొరవారిసత్రం : మండలంలోని కల్లూరు గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన అంకమ్మ దేవాలయం విగ్రహం ప్రతిష్టించి శనివారం గ్రామస్తులు నడుమ కొలుపు చేశారు. ఆలయం వద్ద స్థానికులు భక్తి శ్రద్ధలతో పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

నాయుడుపేట: కిలివేటి కుమార్తెలకు స్వాగతం పలుకుతున్న జనం, సూళ్లూరుపేట: వేనాటి రామచంద్రారెడ్డిని సత్కరిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు





సంక్షేమ పాలనను మళ్లీ తెచ్చుకుందాం

- ఫ్యాను గుర్తుకు ఓటేస్తే పథకాలు ముంగిట్లోకి
- జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు
- కిలివేటి కుమార్తెల విస్తృత ప్రచారం

నాయుడుపేటటౌన్: మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సీఎం చేసుకుని సంక్షేమ పాలనను ముంగిట్లోకి తెచ్చుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య కుమార్తెలు కిలివేటి దివిజ, సౌజన్య పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపికతో పాటు వారిద్దరూ కలిసి ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగ పట్టణ అధ్యక్షులు తేజ రెడ్డి, మెస్ భాస్కర్ రెడ్డి, కావేరిపాకం అశోక్ కుమార్, రాజగోపాలపురం యువత సారథ్యంలో శనివారం సాయంత్రం పట్టణంలోని రాజగోపాలపురంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. జగనన్నను తిరిగి సీఎం చేసుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని కరపత్రాలను పంపిణీ చేశారు. ముందుగా రాయాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. స్థానికులు కిలివేటి కుమార్తెలతోపాటు, చైర్ పర్సన్‌కు గజమాలతో ఘనంగా తస్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడప వద్దకు రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేసి జగనన్నకు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్య, ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని గెలిపించాలని వారు కోరారు. ఓటర్లందరూ ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, రాగి శేషగిరి, డాక్టర్ అలీ, కావేరిపాకం భాను ప్రసాద్, నిడిగింటి చిట్టిబాబు, పేట చంద్రా రెడ్డి, విష్ణు రెడ్డి, నారాయణ రెడ్డి, యశ్వంత్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ రహమతుల్లా, షేక్ రఫీ, కౌన్సిలర్లు రాయపు సరితా, షేక్ జరీనా తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు

ఈ సారి జరగబోయే ఎన్నికల్లో జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరంటూ ఎంపీపీ ధనలక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టురు కిషోర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని అరవపెరిమిడి గ్రామ పంచాయతీ పరిధిలో అక్కడి సర్పంచ్ శంకర్ తదితర నాయకులతో కలసి శనివారం అన్ని కాలనీలు తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. పార్టీ నాయకులు బత్తల భూపయ్య, వెంకయ్య, పాలెల చిన్న అంకయ్య, చిన్న సుబ్బయ్య, హరి, కుంపటి మురళి, నారాయణ, అమరావతి పాల్గొన్నారు.

చంద్రబాబు పథకాలు కాపీనే

దొరవారిసత్రం: రాష్ట్రంలో అమలులో ఉన్న మన పథకాలనే చంద్రబాబునాయుడు కాపీ కొట్టి ప్రచారం చేస్తున్నాడని వైఎస్సార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి తెలిపారు. తొగరాముడి, మీజూరు, కారికాడు, వేలికాడు, నాగినేరి, కరటాముడి గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఫ్యాను గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మరోమారు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రతి కుటుంబానికి తెలియజేశారు. దువ్వూరు మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకురావడంతో పాటు సచివాలయ వ్యవస్థ, జగనన్న సురక్ష, జగనన్న భూహక్కు, మన బడి నాడు-నేడు, పేదలందరికీ ఇళ్లు తదితర పథకాలు అమలు చేసి విప్లవాత్మక మార్పులను రాష్ట్రంలో జగనన్న తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ కింద రూ.25లక్షల వరకు వైద్య సేవలు రోగులకు అందేలా మార్పు చేసి పేదల ఆరోగ్యం విషయంలో ఎంతో తోడ్పాటు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్నే అధికారంలో రావాలని చెప్పారు. అందరూ ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు ప్రసాద్‌నాయుడు, గోపిరెడ్డి, శేఖర్, బాలరాజు, ప్రభాకర్‌రెడ్డి, రమణారెడ్డి, పురుషోత్తం, రాజగోపాల్, బాబురెడ్డి, మునస్వామినాయుడు, సురేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వీరస్వామినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిలివేటి గెలుపుకోసం వేనాటి ప్రచారం

సూళ్లూరుపేట: వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ముచ్చటగా మూడోసారి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మూడోసారి ఎమ్మెల్యేను చేయడానికి సీనియర్ నాయకులు వేనాటి రామచంద్రారెడ్డి శనివారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. అయితే టీడీపీలో సీనియర్ నాయకులుగా వున్న వేనాటి రామచంద్రారెడ్డి ఇటీవలే వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలో ఆయనకున్న పరిచయస్తులను కలిసి ఈ సారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ప్రచారం చేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు అలవల సురేష్, అలవల సుబ్రమణ్యం, అయితా శ్రీధర్, కాకి శ్రీరామ్మూర్తి, భగవాన్‌దాస్ తదితరులు వేనాటికి ఘనంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించి గౌరవించారు. అనంతరం బజారువీధుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో రెండోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని చెప్పారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో మూడోసారి కిలివేటి సంజీవయ్యను ఎమ్మెల్యేగా చేసుకోవడం చారిత్రకమైన అవసరమన్నారు. ఈ రోజున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోను చూస్తుంటే ఆయన నిరుపేదల కోసమే జన్మించారని అనిపిస్తోందన్నారు.



తొగరాముడి గ్రామంలో కరపత్రం అందిస్తున్న దువ్వూరు బాలచంద్రారెడ్డి, నాయకులు



మీజూరు గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



సూళ్లూరుపేట: ప్రచారంలో వైఎస్సార్ సీపీ నేత వేనాటి రామచంద్రారెడ్డి

సేంద్రియ సాగుతో లాభాలు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్ఓ శామ్యూల్

దొరవారిసత్రం: రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతిలో పంటు సాగు చేయడం వలన భూమి సారవంతంగా మారుతుందని సూళ్లూరుపేట సబ్ డివిజన్ డీఎఫ్ఏ శామ్యూల్ అన్నారు. నేలపట్టు పక్షుల కేంద్రంలో శనివారం సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎఫ్ఓ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంతో పర్యావరణం, జీవవైవిధ్యం కాపాడడమే కాకుండా భూమి స్వభావం మారకుండా సహజ సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏడీఏ అనిత మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం వల్ల రైతులకు ఖర్చు తగ్గుతుందని వివరించారు. సమావేశంలో ఎఫ్ఆర్ఏ భాస్కర్ రెడ్డి, ఎఫ్ఎస్ఓ బాలయ్య, ఏఓలు కవిత, జ్యోతిర్మయి, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, సర్పంచ్ రామయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

